కర్నూలు | నంద్యాల
వార్త
7 నవంబర్ , 2023 మంగళవారం పేజీలు 4

# మంత్రులు ఆళ్లగడ్డకు ఏ మేలుచేశారని ఈబస్సుయాత్ర

**- ఏమి ఒరగబెట్టారో తెలిస్తే స్వాగతిస్తాం : మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ, నవంబరు 6, ప్రభాతవార్త:** సామాజిక సాధికారిత బస్సుయాత్ర పేరుతో ఆళ్లగడ్డకు వచ్చిన మంత్రులు ఆళ్లగడ్డ ప్రజలకు ఏమి చేశారని అభివృద్ధికి ఎన్ని నిధులు కేటాయించారని తెలిస్తే మేం కూడ స్వాగతిస్తామని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ అన్నారు. సోమవారం స్థానిక తమ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలను మరోసారి మోసగించేందుకు వైసీపీ ప్రభుత్వం ఈ బస్సుయాత్ర మొదలుపెట్టిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులను ఎంత చిత్రహింసలకు గురిచేస్తున్నారో ప్రత్యక్షంగాచుస్తున్నారని ఒక దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీచేసిన వ్యక్తికి ఏ శిక్ష విధించారో తెలపాలన్నారు. కనీసం మృతుని కుటుంబానికి ఏ సహాయం చేయలేదన్నారు. అలాగే అంబేద్కర్ పేరుతో ఉన్న విదేశీవిద్యను జగనన్న విదేశి విద్యగా మార్చుకున్న దౌరాభాగ్యం వైసీపీ ప్రభుత్వానిది అన్నారు. బిసిలకు 16,800 పదవులు లేకుండా తొలగించింది వైసీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బిసి కార్పొరేషన్ చైర్మన్‌లకు కుర్చికూడ వేసిన పాపాన పోలేదన అలాగే మైనార్టీలకు రంజాన్ తోఫా తొలగించి దుల్హాన్ పథకాన్ని తీసివేశారని షాధిఖాన నిర్మాణాలకు నిధులు లేకఆగిపోయిన ఘనత ఈప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇలా అన్నివర్గాలకు అన్యాయం చేసి ఏవరిని ఉద్దరించాలని ఈసామాజిక సాధికారిత బస్సుయాత్ర నిర్వహిస్తున్నారో ప్రజలకు తెలపాలన్నారు. టిడిపి ప్రభుత్వహయాంలో స్కిల్ డెవలప్ మెంటు ద్వారా అభివృద్ధి మేలు జరిగిందని ఈప్రభుత్వం వచ్చాక డెవలప్‌మెంటు సెంటర్లను మూసివేశారన్నారు. అభివృద్ధి పనులుచేయకుండా ఈబస్సుయాత్ర ఎందుకు చేస్తున్నారో తెలుసుకోవాలని మేం కూడ సిద్దంగా ఉన్నామన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు రైతులకు సాగునీరు అందించేందుకు నాలుగు మార్లుకాల్వల వెంట తిరిగి భీమవరం నుండి నేలపాడు వరకు సాగునీరు అందించిన సత్తా భూమా కుటుంబానిది అన్నారు. సత్తాల గురించి మాట్లాడితే పార్టీలను పక్కనపెట్టి స్వతంత్ర్య అభ్యర్థిగా మీరు పోటీకి వస్తే మేం పోటీకి సిద్దమని ఆమే సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో నాగాంజి, సత్యం, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలలో ఆరు నాటుతుపాకులు స్వాదీనం

**- సిఐ నాగభూషణం**

: వార్త కథానానికి స్పందించిన అటవీశాఖ పోలీసులు
: 9మందిలో ఆరుగురు ముద్దాలు అరెస్టు, మరో ముగ్గురు కోసం గాలింపు

**ఆత్మకూరు నవంబర్6,ప్రభాతవార్త:** నల్లమలలో వన్యప్రానులను నాటుతుపాకులతో వేటాడుతున్నారనే శీర్షిక గత నెల 10వతేది వార్త జాతియ దినపత్రికలో ప్రచురితం అయిన విషయం అందరికి తెలసిందే. మరోసారి నల్లమ లలో నాటుతుపాకులతో లైసెన్సు లేని విదంగా ప్రజల మద్యలో తిరుగుతున్నారనే విషయం అక్టోబర్ 21వతేది ఆత్మకూరు పోలీసు డివిజన్ అధికారి శ్రీనివాసరావు దృష్టికి వెళ్లింది. ఒక వైపు అటవీశాఖ అధికారులు, మరో వైపు పోలీసులు స్పందించి నాటు తుపాకులను స్వాదీనం చేసుకు న్నారు. 6మంది ముద్దాయిలను ఆదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. సోమవారం పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో 6 నాటుతుపాకులు ముద్దా యిలను అరెస్టు చేసి మీడియా ముందు హాజరు పర్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం మాట్లాడుతూ..

2లో



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం -స్పందన కార్యక్రమం కర్నూలులో అబాసుపాలయింది. ఏం స్పందన కార్యక్రమమో.. అధికారులకే లెక్కలేదు.. ఇదెక్కడి సంక్షేమం.. అంటూ స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు గంటకు పైగా వేచి వుండిన అర్జీదారులలో కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. అయితే సదరు స్పందన కార్యక్రమం నిర్వహిం చాల్సిన కర్నూలు రూరల్ తాసిల్దార్ మాత్రం ఎంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమం అన్న విషయాన్ని పక్కన పెట్టి.. తాను వ్యక్తిగత పనులు నిమిత్తం వెళ్లలేదని ఆర్డీవో కార్యాలయంలో ప్రభుత్వ పని నిమిత్తమే వెళ్లానని దబాయిస్తున్నారు.**

- ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల అసహానం
- కర్నూలు రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు లేక వెనక్కి వెళ్లిన అర్జీదారులు
- 12:25 నిమిషాలకు జగనన్నకు చెబుదాం-స్పందన ప్రారంభం




**కర్నూలు, ప్రభాతవార్త :** ప్రతి సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాలు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరుగుతుంటాయి. అయితే కర్నూలు రూరల్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం యధావిధిగా సోమవారం 10 గంటలకు ప్రారంభం కాలేదు. అక్కడికి వచ్చిన అర్జీదారులు స్పందన అర్జీ ఇవ్వాలంటూ సిబ్బ ందిని అడిగితే... సార్ లేరన్న సమాధానం తప్పితే ఇతర వివరణ ఇవ్వలేదు. సారు వస్తారు అని మాత్రమే చెప్పారు. ఉదయం 10:00 నుండి సారు కోసం అర్జీదారులు వేచి ఉంటే మధ్యాహ్నం 12.25 గంటలకు సార్ వచ్చారు. అప్పటికే కొందరు ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ... అధికారుల చర్యలను దుమ్మెత్తి పోస్తూ వెనక్కి వెళ్లిపోయారు.

# అధికారులు లేని.. స్పందన..!

• వివరాలు 2లో

## అర్జీలను సత్వరమే.. పరిష్కరించాలి

**: జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు, నవంబర్ 06, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడంతో పాటు స్పష్టంగా ఎండార్స్మెంట్ అందచేయాలని సూచించారు.. నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జేసీతో పాటు డిఆర్వో మధు సూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అర్జీలను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జగన్‌తోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలు సాధ్యం..!

- ప్రజా సంకల్పయాత్రకు నేటితో ఆరేళ్లు పూర్తి
- రానున్న ఎన్నికల్లో మళ్లీ సిఎం జగనే..: మంత్రి గుమ్మనూరు



**ఆలూరు,నవంబరు 6,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్ ప్రజాసంకల్పయాత్ర చేసి నేటికి 6ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్‌కట్ చేసి కార్యకర్తల మధ్య సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రికి నాయ కులు కేక్ తినిపించారు. అనంతరం మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పథకానికి శ్రీకారం చుట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చరిత్ర సృష్టించిం దన్నారు. నేటికి ఆరేళ్లు పూర్తయ్యాయన్నారు. జగన్ నాడు ప్రతిపక్ష నేతగా 341రోజుల పాటు ప్రజాక్షేత్రంలో ప్రజల మద్య ఉంటూ పాదయాత్రగా 3648కి.మీలు నడిచి ప్రజలకు నేను ఉన్నాను..నేను విన్నాను.. అంటూ భరోసా కల్పించిన గొప్ప నాయకుడు జగనన్న అన్నారు. నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో రాష్ట్రంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రజా సంకల్పయాత్ర ద్వారా రాష్ట్రమంతా తిరిగి రాష్ట్రంలో ప్రతిసామాజిక వర్గంలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా చూసి చలించిన ఏకైక నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టి 2019ఎన్నికల్లో 151స్థానాల్లో గెలిపించారన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని అందుకు ప్రతిఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల్లా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,మండల కన్వినర్ వీరేష్,చిప్పగిరి ఎంపిపి భర్త మారయ్య,జిల్లా కార్యదర్శి రాంభీమ్ నాయుడు,నాయకులు వరుణ్, దీవక్,కిషోర్,సురేష్,ఎల్లార్తి ఎస్‌కె గిరి, వరుణ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ అందరి సహకారంతోనే.. అభివృద్ధి సాధ్యం..!

- సాధ్యంకాని హామీల మాటలు నమ్మి మోసపోవద్దు
- ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



**బేతంచెర్ల, నవంబర్6, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మీ అందరి సహకారంతోనే అనుకున్న అభివృద్ధిని అభివృద్ధి చేసుకోవడం సాధ్యమైందని ప్రతిపక్షాలు చెప్పే సాధ్యంకాని హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. సోమవారం బేతంచెర్ల పట్టణంతోపాటు హెచ్ కొట్టాల్లో దాదాపు రూ.31కోట్ల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ముందుగా బేతంచెర్లలోని అయ్యలచెరువు నుండి బనగానపల్లె రహదారిలో ఉన్న కస్తూర్బా పాఠశాల వరకు రూ.6.8 కిలోమీటర్ల మేర రూ.19.2కోట్లతో వేసిన ఫోర్ లైన్‌ను ప్రారంభించడం జరిగింది. అనంతరం పాదయాత్రగా నంద్యాల -కర్నూలు సర్కిల్ వద్దకు చేరుకుని ప్రముఖ పారిశ్రామికవేత్త బుగ్గన సంజీవరెడ్డితో కలిసి నూతనంగా ఏర్పాటుచేసిన తమ తాత రావ్‌బహదూర్ శేషారెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఇద్దరు బుగ్గన సోదరులు ఒకే సారి కనిపించడంతో పట్టణవాసులు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపి పోచా బ్రహ్మ నందరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

2లో

## దారిదోపిడి దొంగలు అరెస్టు..!

**- దశాబ్దాల కాలం నుండి దారిదోపిడి దొంగతనాలు**



**నంద్యాల క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో పాణ్యం, పాణ్యం టౌన్ బేతంచెర్ల, డోన్ పరిధిలో గతకొద్దికాలంగా మోటర్ సైకిళ్ళపై ప్రయాణిస్తున్న వ్యక్తులను మరణాయుదాలతో దాడిచేసి బేదిరించి నగదు, డబ్బును దోపిడిని చేసిన చెంచు దాసరి వీరయ్య, చెంచు దాసరి రామకృష్ణ, చీగుర్ల గోలుసన్న, అలియాస్ గోలుసుగాడు, బండిఆత్మకూరు నారాయణపురం నిమ్మల వీరన్న, తోట రాజేష్, మహానంది మండలం జెఎంపు సురేష్ ఇంద్రానగర్ చెంచుకాలనీ పాణ్యం, తమ్మరాజుపల్లె శివారులోని రాజధాని డాబా వద్ద అరెస్టు చేయడం జరిగిందని వారి నుండి ఒకజత కాళ్ళ వెండి పట్టీలు 150 గ్రాములు, 31 గ్రాముల బంగారు అభరణాలు, కత్తులు,సెల్‌ఫోన్లు, కలిపి రూ2.10లక్షల విలువగల వాటిని స్వాధీనం చేసుకున్నామని జిల్లాఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ, అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, పాణ్యం సిఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్‌ఐలు ఆశోక్, బిటి వెంకటసుబ్బయ్యతో కలిసి దొంగల వివరాలను వెల్లడించారు. చెంచు దాసరి గొలుసన్న చెంచు దాసరి అశోక్, చెంచు దాసరి నరసింహా వీరిది చెంచుకాలనీ పాణ్యం వీరందరు అరెస్టు కావాల్సి ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఏ 1 నిందితునికి 17 క్రిమినల్ కేసులు, ఏ 2 పది క్రిమినల్‌కేసులు, ఏ3 2015 నుండి ఇప్పటి వరకు 9 కేసులు, ఏ4కు 7 కేసులు, ఏ 5కు 6 కేసులు, ఏ 6కు 5 క్రిమినల్‌కేసులు జిల్లాలోని పోలీస్టేషన్ల రికార్డుల్లో దొంగలుగానమోదు చేయబడిందని తెలిపారు. సమావేశంలో పాణ్యం హెడ్‌కానిస్టేబుల్, ఎఎస్‌ఐలు పాల్గొన్నారు.

# దీపావళి దోపిడీ.. ధమాక..!

: బాణసంచా దుకాణాల ఏర్పాటులో అక్రమాలు
: వ్యాపారుల నుంచి అధిక వసూళ్లు
: ధరలు పెంచి వినియోగదారులపై భారం
: చనిపోయిన వ్యక్తుల లైసెన్సులపై దుకాణాలు
: పోలీసు కేసులున్న లైసెన్స్‌లపై షాపులు
: గత సంవత్సరం లైసెన్స్ లేకుండా 20కి పైగా దుకాణాలు ఏర్పాటు



**దీపావళి పండుగకు వివిధ.. వస్తువులపై వ్యాపార సంస్థలు ధమాకా సేల్స్ ప్రకటించడం తెలిసిందే. అయితే దొపిడీ విషయంలో కూడా ధమాకా నిర్వహిస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. కర్నూలు నగరంలో ఒక నాయకుడి పేరు చెప్పి కొందరు బాణసంచా దుకాణాల ఏర్పాట్లలో పెత్తనం చేస్తున్నారంటున్నారు. లైసెన్సులు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారంటున్నారు. యూనియన్ ద్వారా చెల్లించే మొత్తాలు భారీగా పెంచుతూ వ్యాపారులపై భారం మోపుతున్నారన్నారు. సదరు భారాన్ని వ్యాపారులు ధరలు పెంచి వినియోగదారులపై మోపుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి ధమాక దోపిడి అధికార పార్టీకి మచ్చ తెస్తుందనే వాదన విన్పిస్తోంది.**

**కర్నూలు, నవంబర్ 6, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో బాణసంచా దుకాణాలు 100 వరకు ఏర్పాటు చేస్తారు. అందుకుగాను వ్యాపారుల యూనియన్ ఉంది. యూనియన్ ఆధ్వర్యంలో షాపులు ఏర్పాటు చేసిన గ్రౌండ్ రెంటు, షాపుల ఏర్పాటుకు ఉపయోగించిన రేకులు కర్రల బాడుగ, విద్యుత్ బిల్లులు తదితరాలకు సంబంధించిన ఒక మొత్తం యూనియన్‌కు చెల్లించేవారు. నాలుగు సంవత్సరాల క్రితం రూ 18,000 తీసుకొని అన్ని పనులు సమకూర్చేది. ఆ మొత్తం ఏడాదికి ఏడాది పెరుగుతూ ప్రస్తుతం రూ.34 వేలకు చేరుకుంది. ఇది భారంగా వ్యాపారులు చెబుతున్నారు. అంతేగాక లైసెన్స్‌లు లేకుండా గత ఏడాది 20కి పైగా షాపులు ఏర్పాటు చేశారు. లైసెన్సులు లేని షాపులు ఉన్నా అధికారులు మాత్రం నోరు మెదపలేని పరిస్థితిలో ఉండిపోయారు. అదే విధంగా ఈ ఏడాది కూడా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. అలాంటి దుకాణాలు ఏర్పాటు చేస్తే లైసెన్సులు లకు సంబంధించిన ఖర్చు లేకపోవడంతో వారి దగ్గర ధరలు.. లైసెన్సు ఖర్చులు భరిస్తున్న వ్యాపారుల దగ్గర ధరలు తేడా ఉంటాయని, దాంతో తమ వ్యాపారానికి నష్టం కలిగే అవకాశం ఉందంటున్నారు. నిబంధనల మేరకు బాణసంచా అమ్మకాలు, నిల్వ విషయాలలో ప్రమాదాలు జరిగిన లైసెన్స్ హోల్డర్లకు దుకాణాలు కేటాయించే విషయంలో అధికారులు సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ ఈ దఫా అలా కేసులో ఉన్న లైసెన్స్‌దార్లకు కూడా షాపులు కేటాయించే అవకాశం ఉంది. అంతేగాక కొందరు లైసెన్స్ హోల్డర్లు చనిపోయారు. కానీ ఇతరులు ఆ లైసెన్సుకు సంబంధించి చలానాలు చెల్లించి రెన్యూవల్ చేయించారు. వారికి కూడా షాపులు కేటాయించను న్నారు. ఈ విషయాలలో అధికారులపై తీవ్ర విమర్శలు విన్పిస్తున్నాయి. ముఖ్యంగా షాపుల ఏర్పాటు విషయంలో ఒక క్లస్టర్‌కు కేవలం 50 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయాలి. కాని ప్రస్తుతం ఎస్టీబీసీ కాళాశాలలో 100 వరకు షాపులు ఏర్పాటు చేస్తున్నారు. అందుకు కారణం 2 క్లస్టర్లు ఉన్నాయంటున్నారు. అది సబుబే. అయితే గత ఏడాది 100 షాపులే కాక అదనంగా 20కి పైగా షాపులు ఏర్పాటు చేసి నాలుగు రోజుల పాటు నిర్వహించినా వాటిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అందులో ఆంతర్యమేమిటి అనే ప్రశ్న బహిరంగంగా విన్పిస్తోంది. మొత్తానికి గత ఏడాది బాణసంచా దుకాణాల ఏర్పాటు విషయంలో అధికారులు విఫలమయ్యారనడంలో సందేహం లేదు. ఎంత రాజకీయ ఒత్తిడి ఉన్నా లైసెన్స్ లేకుండా షాపులు ఏర్పాటు చేయడాన్ని సమర్థిస్తారా అనే ప్రశ్న విన్పిస్తోంది.

• వివరాలు 2లో

## పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించండి

**- పాణ్యం నియోజకవర్గం నంద్యాల జిల్లా నుండి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ**

**నంద్యాల, నవంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధిః** ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావు ఇవ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అదేశించారు.



సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు అన్ని మండలాల తహాశీల్దార్‌లతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. సమావేశంలో జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావు ఇవ్వకుండా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఈఆర్వో, ఎఈఆరోల్వలు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అదేశించారు. పాణ్యం నియోజకవర్గం నంద్యాల జిల్లా నుండి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ చేపట్టెవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఈమేరకు సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టిసారించాలని కలెక్టరు అదేశించారు. ఒకేఇంట్లో 10 ఓట్లకు మించి ఓటర్లు ఉన్నట్లయితే మరోసారి రీవెరిఫికేషన్ చేయాలని సూచించారు. జంక్ క్యారెక్టర్స్ ఉన్న లోపాలు, చిరునామాలో మార్పులు, ఫోటో మిస్‌మ్యాచింగ్ తదితర లోపాలు లేకుండా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్దం చేయాలని కలెక్టరు అదేశించారు. ఒక పోలింగ్ స్టేషన్‌లో 2 శాతం ఓట్ల తొలగింపులో 4 శాతం ఓటర్ల చేర్పులు ఉంటే ఈఆర్వోలు, నిశితంగా పరిశీలించి ఇందుకు సంబంధించిన కారణాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు.

# అధికారులు లేని "స్పందన"..!

**(తరువాయి)** ఉదయం సాధారణంగా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిరాగానే పక్కనే ఉన్న ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మరో కార్యక్రమానికి సంబంధించి ఆర్డీఓతో కలిసి ఉన్నారు. అయితే ఆయన స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించేందుకు మరో అధికారిని ఎవరిని కార్యాలయంలో ఉంచలేదు. దీంతో కార్యాలయంలో ఉన్న సిబ్బంది సార్ వస్తారు తమకెందుకు అని ఎవరి పనుల్లో వారు ఉండిపోయారు. తాసిల్దార్ మాత్రం ఆర్డీవో కార్యాలయంలో మధ్యాహ్నం 12:20 వరకు ఉండిపోయారు. అప్పుడు ఆయన వచ్చాక అర్జీదారులు అర్జీలు సమర్పించారు. అప్పటికే కొందరు వెనక్కి వెళ్ళారు. ఈ విషయంలో తీవ్ర విమర్శలు వచ్చాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పారదర్శకత చూపించేందుకు, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే నిమిత్తము ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం విషయంలో చాలా నిక్కచ్చిగా ఉంటున్నారు. అదే క్రమంలో జిల్లా అధికారుల సైతం స్పందన కార్యక్రమాలకు వచ్చే అర్జీలు, వాటి పరిశీలన, ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాంటి కార్యక్రమాన్ని తాసిల్దాం నిర్లక్ష్యం చేశారంటూ అర్జీదారులు తీవ్ర అసహనం వెలిబుచ్చారు. ఈ విషయంపై తాసిల్దారును ప్రభాతవార్త వివరణ కోరగా వ్యక్తిగత పనులు నిమిత్తం బయటికి వెళ్లలేదని దబాయించారు. ప్రభుత్వ కార్యక్రమం నిమిత్తమే ఆర్డీవో కార్యాలయంలో ఉన్నానని తెలిపారు. అయితే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యామ్నాయంగా మరొక అధికారిని ఇక్కడ ఏర్పాటు చేయవచ్చు కదా అనే విషయానికి ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయారు. కార్యాలయంలో అధికారులు ఉంటారు కదా, చూసుకుంటారు కదా అంటూ ఆయనకు తోచిన సమాధానం ఇచ్చారు. అయితే మొత్తానికి కొందరు అర్జీదారులు మాత్రం రెండు గంటలకు పైగా వేచి ఉండి తీవ్ర అసహనంతో ఇళ్లకు వెళ్లిపోయారు.

**వివరణ ..:** ఈ విషయంపై కర్నూల్ ఆర్డీవోను ప్రభాతవార్త వివరణ కోరడం జరిగింది. కర్నూలు రూరల్ ఎంఆర్ఓ తన కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమంపై ఉన్నారన్నారు. అయితే ఆ సమయంలో అక్కడ అర్జీలు స్వీకరించేందుకు మరో అధికారిని నియమించాల్సింది అని ఆయన అన్నారు.

## నల్లమలలో ఆరు నాటుతుపాకులు స్వాదీనం

**(తరువాయి)** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గత అక్టోబర్ నెలలో ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ వెలుగోడు రేంజ్‌లో మూడు దుప్పి పిల్లలను నాటుతుపాకులతో చంపివేటాడిన వదను అటవీశాఖ అధికారులు గుర్తించడంతో పరారిలో ఉన్న ముద్దాయిలను పట్టుకునేందుకు ఆదివారం రాత్రి వెలుగోడు రిజర్వాయర్ సమీపంలోని గట్టుతాండ వద్ద వేటగాళ్ళ కోసం మాటువేయడంతో తుపాకులతో వేటకు వెళ్తూన్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాటుతుపాకులు, 6లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. అరెస్టు అయిన ముద్దాయిలందరు నేర చరిత్ర కలిగిన వారే ఉన్నారని వివరించారు. వీరందరు ఆత్మకూరు మండలంలోని సిద్దాపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించామని వివరించారు. పీట్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై అటవీశాఖలో రెండు కేసులు నమోదు ఉన్నాయన్నారు. ఈశమ్ ప్రతాప్‌పై నాటుసారా కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. పీట్ల మహేష్‌పై గతంలో ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో ఇతనిపై రెండు నాటు తుపాకుల కేసులు ఉన్నట్లు వెల్లడించారు. పీట్ల ఈరన్న పై 3 పారెస్టు కేసులు ఉన్నాయని తెలిపారు. సంపంగి రాఘవేంద్రపై ఒక గంజాయి కేసు, 1 ఘర్షణ కేసులు ఉన్నాయని వివరించారు. కొత్త రామాపురం గ్రామానికి చెందిన కుంచల శివ అనే ముద్దాయిపై గలట కేసు, గంజాయి కేసు 4 దొంగతనాల కేసులు నమోదైయాయని వివరించారు. వీరందరు కలసి నాటు తుపాకులతో లైసెన్సులు లేని ఆయుదాలను దగ్గర ఉంచుకోని అక్రమంగా వేటా కొనసాగిస్తున్నారని తెలిపారు. మరో ముగ్గురు ముద్దాయిలను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ దాడులో ఆత్మకూరు ఎస్ఐలు కృష్ణమూర్తి, నారాయణరెడ్డి, వెలుగోడు ఎస్ఐ వెంకటప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, హోంగార్డు అమీర్, తదితరులు పాల్గోన్నారు.

## మీ అందరి సహకారంతోనే.. అభివృద్ధి సాధ్యం..!

**(తరువాయి)** ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి పాదయాత్ర కొనసాగిస్తూ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహా లకు పూలమాలలువేసి నివాళుల ర్పించారు.అనంతరం బనగానపల్లె -డోన్ కూడలి నుండి హెచ్‌కొట్టాల వరకు 3.4కిలోమీటర్ల మేర రూ.8.2కోట్లతో వేసిన ఫోర్‌లైన్ రోడ్డును ఆయన ప్రారంభించారు. హెచ్ కొట్టాలకు చేరుకున్న మంత్రి నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రం,వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్,సచివాలయం,బల్క్‌మిల్క్ సెంటర్లను ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన సభలో బుగ్గన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో నా పై నమ్మకంతో విజయం కట్టబెట్టిన ప్రతిపక్షంలో ఉండడంతో ఏమి చేయలేకపోయానని అయినా 2019లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు నా పై నమ్మకంతో మరోమారు విజయం కట్టబెట్టడంతో అన్ని అభివృద్ధి పనులను చేసుకోగలిగామన్నారు. అయితే ప్రస్తుతం ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులు అభ్యర్థులమంటూ అలివికాని మాటలు చెబుతూ ప్రచారాలు కొనసాగిస్తున్నారని వాటిని నమ్మి మోసపోవద్దన్నారు డిసెంబర్ నెలకల్లా ఇంటింటికి మినరల్ వాటర్ కన్న స్వచ్ఛమైన వాటర్‌ను గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా అందించబోతున్నామన్నారు. ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్‌లో నాడు వెనుకబడిన నియోజకవర్గం డోన్ అయితే నేడు మొదటి స్థానంలో ఉన్న నియోజకవర్గం డోనేనని ఆయన అన్నారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ సలహాదారు భరత్ కుమార్‌రెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి,హెచ్‌కొట్టాల సర్పంచ్ వెంకటలక్ష్మి,ఆర్డీవో వెంకటరెడ్డి,ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి,ఎస్‌ఈ నాగరాజు,డీఈ ప్రసాదరెడ్డి,ఏఈ మునిస్వామి,పలువురు అధికారులు, గుత్తేదారులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా బ్యాలెట్‌కు విశేష స్పందన

**నందికొట్కూరు, నవంబర్ 6,ప్రభాతవార్త:** విధ్యుత్ చార్జీల పెంపుదలపై సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నుండి ప్రజల నుండి విశేష స్పందన లభించిధి. సోమవారం పటేల్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతు విధ్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకిస్తూన్నారని, కేంద్ర ప్రభుత్వం రాష్టాను తన గుప్పిట్లో పెట్టుకొని ప్రజలపై భారం మోపుతున్నదని వారు విమర్శించారు. దాదాపు 500 మంది పాల్గొనగా 460 మంది వ్యతిరేకతను బ్యాలెట్ ద్వారా తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు, పి.పక్కీర్‌సాహెబ్, టి.గోపాలక్రిష్ణ, నాగన్న, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

**ఆదోని,నవంబరు 6,ప్రభాతవార్త :** ఈ నెల 11న మాదిగ,ఉపకులాల విశ్వరూప మహాసభ చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎం జగన్ పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని ఇందిరాగాంధీనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ,యువకులు పెద్దఎత్తున తరలివచ్చి చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మణికంత,మన్మోహన్,అజయ్,చిన్న కుమార్,రామాంజి,నరసింహులు మాట్లాడుతూ వర్గీకరణ జరిగితేనే మాదిగ ఉపకులాల వాళ్ల విద్య,వైద్య,ఆరోగ్య,రాజకీయపరంగా కూడా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్,విజయ్,సోమేష్,రామాంజి,చిన్న తిమ్మప్ప,గోవిందు,పరమేష్,రామకృష్ణ,అక్షయ్, శీను,వీరేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పునాదిరాళ్లకే పరిమితమా.. ఉక్కు పరిశ్రమ నిర్మించరా..?

**దేవనకొండ,నవంబరు 6,ప్రభాతవార్త :** కడప ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని,విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న రాష్ట్రవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని డివైఎఫ్‌ఐ మండల కార్యదర్శి కె శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంకా ఎన్నేళ్లని రాయలసీమను కరువు సీమ అని చెప్పుకుందాం..ఎనాళ్లని ఉద్యోగాల కోసం ఏ ఉపాధి కోసం వలసలు వెళదాం..పాలకుల నిర్లక్ష్యానికి బలి అవుతూనే ఉందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని చట్టం చేశారు కదా..మరి ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనుకుంటూ పొరపాటే మనం మన హక్కుల కోసం పోరాడే సాధించుకుందామన్నారు. ఈ నెల 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నాగేంద్ర,మహేంద్ర,వీరప్ప,జావిద్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించండి

**బనగానపల్లె,నవంబర్6,ప్రభాతవార్త:** ఉద్యోగులు,ఉపాధ్యాయులకు నవంబర్ 6వ తేది దాటినా ఇంతవరకు జీతాలు చెల్లించకపోవడం విచారకరమని వెంటనే జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి,జిలా ్ల సహా అధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావులు డిమాండ్ చేశారు.సోమవారం బనగానపల్లె ఏపీటీఎఫ్ డివిజన్ కార్యాలయం నందు వారు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు జీతాలు రాకపోవడం వల్ల అనేక నిత్యవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.బ్యాంకుల్లో ఈఎంఐలకు వడ్డీల మీద వడ్డీలు కట్టలేక ఉపాధ్యాయ,ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని అందుకే ఉద్యోగ,ఉపాధ్యాయులందరూ జీతాలు మహాప్రభో అంటూ వెంటనే జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఏ ఒక్క నెలలో 1వ తేదిన జీతాలు చెల్లించలేదని తెలిపారు.నెల రోజులు పనిచేస్తే 1వ తేదిన జీతాలు ఇవ్వలేని పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.అంతేకాక అనేక ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలలను కలపడం వల్ల 1,2 తరగతుల గల పాఠశాలలు విద్యార్థులులేక మూతపడే స్థాయికి ప్రభుత్వం తీసుకువచ్చింది కనుక ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో కలిపే నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరారు.అనేక మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి సింగిల్ టీచర్‌గాను,అసలు ఉపాధ్యాయులులేని పాఠశాలలుగా మిగిలిపోయాయన్నారు.వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రామకృష్ణ,రాష్ట్ర కౌన్సిలర్లు వి.సుబ్బరాయుడు,పి.సుబ్బరాయుడు, జె.రామకృష్ణ,బనగానపల్లె మండల అధ్యక్షులు జె.వెంకటకృష్ణుడు,కె.రమేష్,కుమార్‌బాబు, కె.గోవింద నాయక్,ఎన్.పోలియో నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చూడండి

**- ఆర్థిక మంత్రి బుగ్గనకు బేతంచెర్ల జర్నలిస్టుల వినతి**

**బేతంచెర్ల,నవంబర్6,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఎన్నడులేని విధంగా కేబినెట్ ఆమోదంతో మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని షరతులు లేకుండా జర్నలిస్టులందరికి ఈ కానుక వర్తింజేలా చూడాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి బీజేడబ్ల్యూఎస్(బేతంచెర్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ) ప్రతినిధులు సోమవారం వినతిపత్రం అందజేశారు.ముందుగా కేబినెట్ ఆమోదం తెలపడం పై మంత్రిని దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.కేబినెట్ ఆమోదం చేయడంతోపాటు అమలు చేయనున్న జీవోలో ఇతర షరతులు ఏమి లేకుండా పనిచేసే ప్రతి జర్నలిస్ట్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ నిర్మాణం కూడా ప్రభుత్వమే చేపట్టేలా చూడాలని మంత్రిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు డి.వెంకటరాముడు,వెంకటేశ్వర గౌడ్,వి.బి.రాముడు,లక్ష్మయ్య,వేణుగోపాల్,నాగమధు,కె.సుబ్బరాయుడు,నాగరాజు,మదనభూపాల్ నాయుడు,వి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి దోపిడీ ధమాక

**(తరువాయి)** షాపుల ఏర్పాటుకు సంబంధించి ప్రస్తుతం ఉన్న నాయకులు అధికంగా వసూలు చేస్తున్నారని వ్యాపారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో రూ.18,000 ఉండేది. తర్వాత రూ.23,000 చేశారు. గత సంవత్సరం రూ.28,500 చేశారు. ప్రస్తుతం రూ.34,000 చేశారు. ఇలా భారం పెంచడం భరించలేమని చెబుతున్నారు. ఉదాహరణకు లక్ష రూపాయల బాణసంచాతో షాపు ఏర్పాటు చేయాలనే వ్యాపారికి జీఎస్టీ, లైసెన్స్ రెన్యువల్, ట్రాన్స్పోర్ట్ తదితర మొత్తాలతో పాటు యూనియన్‌కి ఇచ్చే మొత్తం కలిపి దాదాపుగా 80 వేల రూపాయలు అవుతుంది. అంటే లక్ష రూపాయల సరుకు అమ్ముకోవడానికి రూ.80 వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో రూ.80,000 కూడా ధరల పెంచి వనియోగదారుల నుంచి రాబడుతున్నారు. ఈ విషయంలో గత ఏడాది వివాదం జరిగిందని ఈ అసోసియేషన్ మాజీ నాయకులు కిషన్ వివరించారు. ప్రస్తుతం ఉన్న వ్యక్తులు రాజకీయ నాయకుల పేరు చెప్పి అధిక మొత్తలు తీసుకోవడమే కాక, అనధికారికంగా షాపులు ఏర్పాటు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై పోలీస్ కేసులు పెట్టి పోలీస్స్టేషన్లో కూర్చోబెడుతున్నారని వివరించారు, ఇదంతా దౌర్జన్యం అని ఆయన అన్నారు, గత ఏడాది షాపుల ఏర్పాటుకు గాను యూనియన్‌కు చెల్లించే మొత్తం విషయంలో వివాదం జరిగిందని అప్పటి డిఎస్పీ మహేష్ వద్ద పంచాయతీ జరిగిందన్నారు. చివరకు వారి ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేయడమే కాక.. అనధికారికంగా షాపులో ఏర్పాటు చేశారన్నారు. ఈ దఫా కూడా తాము 25 వేల మొత్తానికే షాపుల ఏర్పాటు పనులు చూడగలమని.. అయితే ప్రస్తుతం ఉన్న వర్గం వారు రూ.35 వేలు వసూలు చేస్తున్నారన్నారు. ఇలాంటి అక్రమాల వలన వ్యాపారులకు నష్టం జరగదని వారిపై పడే భారాన్ని వినియోగదారులపైనే మోపుతారని ఆయన అన్నారు. ముఖ్యంగా షాపులో ఏర్పాటు విషయంలో అక్రమాలు జరగకుండా అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## జంగమ కులస్థుల నూతన కార్యవర్గం ఎన్నిక

**క్రిష్ణగిరి,నవంబర్6,ప్రభాతవార్త :** జంగమ కులస్థుల నూతన కార్యవర్గంను సోమవారం రోజు ఎన్నుకున్నారు.మండల పరిది లోని చుంచు ఎర్రగుడి గ్రామంలోని రామలింగేశ్వర దేవాలయంలో మండలంలోని జంగమ కులస్థులు అందరు సమావేశం అయ్యారు.ఈ సమావేశం కర్నూలు జిల్లా జంగమ సంక్షేమ అద్యక్షులు విశ్వేశ్వరయ్య అధ్యక్షతన జరిగింది.వారి కులస్థులు ఎదుర్కోంటున్న సమస్యలపై వారు చర్చించారు.అనంతరం నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా రవికుమార్,కార్యదర్శిగా చైతన్య కుమార్,కోశాదికారిగా నాగయ్యను ఏకగ్రీవంగా వారు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కులం వారు అనాదిగా శివాలయంలో అర్చన చేస్తూ జీవనం చేస్తున్నామన్నారు. జీవనోపాది,గౌరవవేతనం లాంటి అనేక సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మల్లేశ్వరయ్య,రాష్ట్ర అర్చకసంఘం ఉపాద్యాక్షులు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి ఒక దివ్యాంగుడి జీవితం అగమ్య గోచరం

**నంద్యాల, నవంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల జిల్లా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి ఒక దివ్యాంగుడి జీవితం అగమ్యగోచరంగా మారిందని జిల్లా మేజిస్ట్రేట్ అవరణలో స్పందన కార్యక్రమం సందర్భంగా దళిత ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం అధ్యక్షులు కోటేశ్వర్‌రావు, దేవనగర్ వేణు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు గోపవరం శేషు, మరియు కుటుంబసభ్యులు, మాల మహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామిలు మాట్లాడుతూ చిన్న కంబలూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు సుధాకర్ మదిగ కులంకు చెందిన వాడు కడు బీదవాడు తను తన భార్య ముగ్గురు పిల్లలతో జీవనం కొనసాగించుచున్నాడు. 2006లో ప్రభుత్వ సర్వేనం.279/2 నందు మూడు ఎకరాలు డి పట్టా 1బి యూనిక్ నంబరుతో కూడిన టైటిల్ డీడ్‌తో కూడిన పాసు పుస్తకం దివ్యాంగుడైన సుధాకర్‌కు స్వాదీనం చేసి యున్నారు. అయితే చిన్న కంబలూరు గ్రామానికి చెందిన కొమ్మునారాయణ, కొమ్ము మాధవి, యం నడిపి రామాంజనేయులు, యం బాలాంజనేయులు,వరలక్ష్మీ దివ్యాంగుడైన సుధాకర్ అధీనంలో ఉన్న డీ పట్టాభూమిని దౌర్జన్యంగా బౌతికంగా తీవ్రంగా హింసించి సుధాకర్ డి పట్టాభూమిని స్వాధీనంచేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి సుధాకర్ నుండి స్వాధీనం చేసుకున్న భూమిని అతనికి స్వాధీనంచేసి న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈసందర్భంగా అనేక మార్లు సమస్య గురించి స్పందనలో ఇచ్చినప్పటికి న్యాయం జరగలేదు. సంబంధిత అధికారులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి తక్షణమే న్యాయం చేయాల్సిందిగా కోరారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

**ఆదోనిలీగల్, నవంబర్06, ప్రభాతవార్త ;** ఆదోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని వి.తస్లీమా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్-19 యోగా క్రీడల్లో జాతీయస్థాయికి ఎంపికయ్యిందని కళాశాల ప్రిన్సిపాల్ సంజన తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో వీరవసరములో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19లో యోగా క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. అలాగే నేషనల్ యోగా క్రీడలకు ఎంపిక అయ్యిందని చెప్పారు. కర్నూలు జిల్లాలో యోగా క్రీడల్లో మొదటి బహుమతిని సాధించిందన్నారు. యోగా క్రీడల్లోనే కాకుండా ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల మార్చి-2023లో కూడా మొదటి సంవత్సరంలో 409 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచిందన్నారు. అటు చదువులోనూ, యోగా క్రీడల్లోనూ టాపర్‌గా తస్లీమా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు చిట్టిప్రసాద్, గ్రంథాలయ అధ్యాపకులు, ఎన్ఎంఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోవిందరాజులు, జంతుశాస్త్ర అధ్యాపకురాలు వేదావతి, బడేసాబ్, సూరిబాబు, రంగన్న, శివయ్య, శ్రీనివాసులు, ఈరన్న, శాంతిస్వరూప్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**ఆలూరు,నవంబరు 6,ప్రభాతవార్త :**

ఈ నెల 8వ తేదీన జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి,జిల్లా సహాయ కార్యదర్శి మైనాలు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో గోడపత్రికలను విడుదల చేసి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని,విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నవంబరు 8న రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ఎంతోమంది త్యాగాలతో విద్యార్థి,యువజన నాయకులు 32మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబరు 8నాటికి వెయ్యిరోజులు పూర్తవుతున్న సందర్భంగా వామపక్ష,విద్యార్థి యువజన సంఘాలు ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో ఈ నెల 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా,నూతన పరిశ్రమల ఏర్పాటు వంటి విభజన హామీలన్నింటిపై నిర్లక్ష్యం చేస్తున్నారాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గిరిమూర్తి,మండల సహాయ కార్యదర్శి అఖీరానంద,జగదీష్,కార్తీక్,దుర్గాప్రసాద్,విక్రమ్ తదితరులున్నారు.

## బళ్లారి నుండి హొళగుందకు నైట్‌ఆల్ట్ సర్వీసు నడపాలి

**హొళగుంద,నవంబరు 6,ప్రభాతవార్త :**

బళ్లారి నుండి హొళగుందకు నైట్‌ఆల్ట్ బస్సు సర్వీసును నడపా లని మాజీ సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప,ఆలూరు తాలుక కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ చైర్మన్ మంగయ్య, మండల యువజన సంఘం నాయకులు రంగన్నలు కర్ణాటక డిపో అధికారులను కోరారు. సోమవారం బళ్లారి కెఎస్ ఆర్‌టిసి డివిజనల్ కంట్రోల్ అధికారికి డిపిఓ చామరసకి,బళ్లారి డిపో-2లోని ఏటిఎస్ చంద్రశేఖర్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బళ్లారి డిపో నుండి సాయంత్రం 6గంటలకు కొత్త బస్సు సర్వీసులు వదిలి మరుసటి రోజు ఉదయం 6గంటలకు హొళగుంద నుండి బస్సును వదలాలన్నారు. ప్రయాణికులు,చికిత్స కోసం వెళ్లే రోగులకు సాయంత్రం వేళలో బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున నైట్‌ఆల్ట్ బస్సు సర్వీసు వదలాలని డిమాండ్ చేశారు. బళ్లారి డిపో చామరస మాట్లాడుతూ అంతరాష్ట్ర బస్సు సర్వీసులు నడపడానికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యంగా ఎల్లార్తి,హొళగుంద,పాల్తూరు బస్సులు నడపడానికి ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. బస్సు నడపడానికి మేము సిద్దంగా ఉన్నామని అయితే కొన్ని నిబంధనల వల్ల బస్సులు వదలడానికి వీలు కలగలేదని నెలలోపు కొత్తసర్వీసు బస్సులు నడపడానికి శ్రద్ద వహిస్తామని అన్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**అవుకు, నవంబర్6, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఈనెల 11వ తేదిన జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని అవుకు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సాత్రి రామచంద్రుడు పిలుపునిచ్చారు.ఈనెల 11న జరగబోయే విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని తెలియజేశారు.హైదరాబాద్‌లో జరిగే ఈ సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్రకు ఆరు సంవత్సరాలు పూర్తి

**- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**గడివేముల, నవంబర్06, ప్రభాతవార్త ;** ప్రజాసంకల్ప యాత్ర సోమవారంనాటితో ఆరు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గడివేముల మండలం కరిమద్దెల గ్రామంలో పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సీఎం సంక్షేమ సామ్రాట్ జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2024లో వైఎస్సార్‌సీపీ గెలుపు - తెర్నకల్ సురేంద్రరెడ్డి

**కర్నూలు, నవంబర్ 06, ప్రభాతవార్త :** రానున్న శాసన సభ ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ పార్టీ విజయం సాధిస్తుందని తెర్నేకల్ సురేంద్రరెడ్డి ప్రకటించారు. జగనన్న ప్రజా సంకల్ప యాత్రకు నేటితో సరిగ్గా ఆరేళ్ళు అయినా సందర్భంగా కర్నూలు నగరంలోని వైస్సార్సీపీ జిల్లా పార్టీ ఆఫీస్ నందు కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ బి వై రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీ.మోహన్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర నాయకులు, అబ్జర్వర్ కర్నూల్ జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ తెర్నకల్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ... జగనన్న ప్రజా సంకల్ప యాత్రకి నేటితో సరిగ్గా ఆరేళ్ళు, 2017, నవంబరు 6న ఇడుపులపాయలో తొలి అడుగు వేసిన జగనన్న 341 రోజుల పాటు ఎన్నో క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొని ఏకంగా 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు.. 2019 జనవరి 9న ఇచ్ఛాపురంలో ఈ యాత్ర ముగిసిందని గుర్తు చేశారు.. జగనన్న సంకల్పానికి మెచ్చిన జనం దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో 2019 ఎన్నికల్లో గెలిపించారన్నారు. అదేవిదంగా 2024 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ వైస్సార్సీపీని ప్రజలు ఆశీర్వదిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మచ్చలేని ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం ఉంద్ని, ప్రజలు మళ్లీ మళ్లీ ఓట్లేసి అధికారం అందిస్తారని సురేంద్రరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, మద్దయ్య, వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయకులు తిరుమలేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు బేగ్, మహిళా యూత్ లీడర్ జయలక్ష్మి, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు సేవా గుణాన్ని అలవరుచుకోవాలి

**- అగ్నిమాపకశాఖ అధికారి నరసింహులు**

**బనగానపల్లె,నవంబర్6,ప్రభాతవార్త:** బనగానపల్లె ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తాను కూడా మీ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానంటూ షాషావలికి చిన్ననాటి స్నేహితుడైన రంగనాయకులు బెంగుళూరు నుంచి బనగానపల్లెకు వచ్చి బనగానపల్లె పట్టణంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమం నందు వయోవృద్ధులకు చలికాలం దృష్టిలో ఉంచుకుని దుప్పట్లు,వాటర్ బాటిళ్లు,అరటిపండ్లు సోమవారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అగ్నిమాపకశాఖ అధికారి నరసింహులు మాట్లాడుతూ స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ కార్యక్రమాలు ఎంతో హర్షించదగ్గ విషయమని రంగనాయకులు ఎంతో దూరం నుంచి వచ్చి వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు.ఇలాంటి కార్యక్రమంలో నేను పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.వచ్చే కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేస్తానని నాకు ఈ అకాశం ఇచ్చిన ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలికి,సభ్యులకు మరియు చెల్లిరాణి,బావ బాలకృష్ణకు రంగనాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వతంత్ర టీవీ రిపోర్టర్ షాషావలి,10టీవీ రిపోర్టర్ శ్రీకాంత్,బాలరాజు మరియు వృద్ధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను వినియోగించుకోండి -డీఈఈ మద్దిలేటి

**బనగానపల్లె,నవంబర్6,ప్రభాతవార్త:** ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని బనగానపల్లె విద్యుత్ అధికారులు డీఈఈ ఎన్.మద్దిలేటి,ఏఈఈలు బి.శ్రీనివాసులు, వై.గర్జప్పలు పేర్కొన్నారు.పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో డీఈఈ ఎన్.మద్దిలేటి మాట్లాడుతూ డోన్ పట్టణంలోని డివిజన్ కార్యాలయంలో ఈనెల 8వ తేది బుధవారం ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక విద్యుత్ అదాలత్ అన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్‌కు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాస్పత్రిలో తెరుచుకున్న ఎంఆర్ఐ సిటి స్కాన్ సెంటర్లు

**కర్నూలు అర్బన్, నవంబరు 6, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గత ఐదు రోజులుగా మూపించి ఉన్న ఎమ్మారై సిటిస్కాన్ సెంటర్లు ఈరోజు తిరిగి యధావిధిగా తెరుచుకోవడం జరిగింది. గత ఐదు రోజుల కిందట ఎమ్మారైసిటిస్కాన్ సెంటర్ల కరెంటు బకాయిలు చెల్లించలేదని కారణంతో జిల్లా కలెక్టరు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు స్కాన్ మూపించిన విషయం విధితమే. అయితే ఈరోజు సిటిస్కాన్ సెంటర్‌కు కరెంటు బకాయిలు మొత్తం చెల్లించడం, ఎమ్మారైసిటిస్కాన్‌కు ఉన్న కరెంటు బాకాయిలో సగం చెల్లించడం జరిగిందని స్కాన్ సెంటర్ల వారు తెలిపారు. అంతేకాకుండా అసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటరంగారెడ్డిని కలిసిన స్కాన్ సెంటర్ నిర్వాహకులకు తిరిగి యధావిధిగా ప్రారంభించుకోమని తెలియజేశారని చెప్పడం జరిగింది. మిగతా కరెంటు బకాయిలు వీలైనంత త్వరలో చెల్లించడం జరుగుతుందని ఎమ్మారై స్కాన్ సెంటర్ వారు తెలిపారు. ఇన్నిరోజులుగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎమ్మారైకొరకు తీవ్ర ఇబ్బందులు పడుతూ బయట ఉన్న ఎమ్మారై స్కాన్ సెంటర్లకు పరుగులు పెడుతూ జేబులకు చిల్లులు పడుతూ భారీగా నష్టపోయామని తిరిగి ఎమ్మారై స్కాన్ సెంటర్ తెరుచుకోవడం రోగులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామిఅమ్మవార్లకు వైభవంగా పల్లకిసేవ

**బనగానపల్లెరూరల్,నవంబర్6,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా ,వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకిలో కూర్చుండజేసి,అలాగే నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకిసేవ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పల్లకిసేవ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అక్కడి భక్తులకు అర్చకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,ఆలయ అర్చకులు మహేష్ శర్మ,సత్యనారాయణ శర్మ,లోకనాథ్(చిన్నుస్వామి),దేవుడు,రాఘవేంద్ర శర్మ,ఆలయ సిబ్బంది రమేష్ బాబు,భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై అసత్య అరోపణలు మానుకోవాలి

**నందవరం, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డిపై మాధవరావు దేశాయ్ అసత్య అరోపణలుచేయడాన్ని మానుకోవాలని టిడిపి మండల నాయకుడు గురురాజ దేశాయ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ ఖాసిం వలిలు మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రమైననందవరంలో ఆయన స్వగృహం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశకుటుంబం అంటే ఒక మాదవరవు ఒక్కరే కాదని దాదాపు 30 కుటుంబాలున్నాయని ఆయన గుర్తించుకోవాలన్నారు. మండలంలోన సుమారు 19 పంచాయితీల్లో టిడిపి నాయకులుఐక్యమత్యంగా ఉన్నారని ఎప్పుడుకూడ మాజీ ఎమ్మెల్యేపై అసత్య అరోపణలు చేయలేదన్నారు. కానీ వ్యక్తిగత సమస్యల కోసం మాజీ ఎమ్మెల్యేపై అబండాలు వేయడం చాల విడ్డురకరం అన్నారు. మాధవరావు రాజకీయాల్లో ఉన్న దేశాయ్ కుటుంబానికి చేసిన ఒక్క బొట్టుకూడ లేదని అవేదన వ్యక్తం చేశారు. అన్నం పెట్టిన తెలుగుదేశం పార్టీని వెన్నుగుద్దడం చాల భాదకరం అన్నారు. పంటపొలాల్లో కలుపు మొక్కలు కూడ పచ్చగానే ఉంటుంది. పంట రావాలంటే కలుపుమొక్కల ఎలా పీకివేయాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలంటే మీలాంటి కలుపుమొక్కలు టిడిపి పార్టీ నుండి తొలగించాలన్నారు. ఇప్పటికైనా గుర్తించుకొని మాజీ ఎమ్మెల్యేకు క్షమాపణ కోరి ఆయన ఆశీస్సులు తీసుకొని పార్టీలో కొనసాగాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మాజీ సర్పంచ్‌రామన్న గౌడ్, సోమలగుడూరు శ్రీనివాస్‌రెడ్డి, చాకలి చంద్ర, కైరవాడి వీరేష్, రైమాన్ శివ, దానియేలు, పాండు, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి పని కల్పిస్తాం : ఏపిఓ

**తుగ్గలి,నవంబరు 6,ప్రభాతవార్త :** జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి ఉపాధి హామీ పనులను కల్పిస్తామని ఏపిఓ రామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం నందు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లోని కూలీలెవరు వలసలకు వెళ్లొద్దన్నారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికి పనిని కల్పిస్తామన్నారు. ఉపాధి కూలీలు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఇప్పటికే మండలంలో మారెళ్ల, బొందిమడుగుల,శభాష్‌పురం గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయన్నారు. మరికొద్ది రోజుల్లో మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉపాధి పథకం పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలు పొట్ట చేత పట్టుకుని వలసలకు వెళ్లకుండ స్థానికంగా కల్పించే ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**పత్తికొండ,నవంబరు 6,ప్రభాతవార్త :** ఏపి మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలు జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య తాలుక నాయకురాలు రామాంజినమ్మ,బాలమ్మ,లక్ష్మి,ఇంద్రావతి, రామాంజినమ్మ,లక్ష్మి,సారా యాదమ్మలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనం నందు మహిళా సమాఖ్య కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మద్యపాన నిషేదం వైపుగా దశలవారి మద్యం నియంత్రణ చర్యలు చేపడతామని ఎన్నికల వాగ్దానం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 17నుంచి 19వ తేదీ వరకు నంద్యాలలో జరుగు ఏపి మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలు జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి



**కోడుమూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** స్థానిక మేజర్ గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లాకలెక్టర్‌కు విన్నవించారు. స్పందన కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది తమ సమస్యల గురించి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించి కార్మికులకు రావాల్సిన వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత కార్మికులు పోలేశ్వ రమ్మ, సువర్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక

**క్రిష్ణగిరి, నవంబర్6, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యలపై పరిష్కారం కాని సమస్యలున్న వారు డోన్ ట్రాన్స్‌కో కార్యలయం న ఒదు బుధవారం రోజు హజరై వారి సమస్యలను ఉన్నాతాదికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. పెండింగ్ బిల్లులున్నా ఇతరత్రా సమస్యలున్న వారు డోన్‌లో విద్యుత్ కార్యలయంనకు చేరుకొని లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని క్రిష్ణగిరి ట్రాన్స్‌కో ఏ.ఇ మద్దిలేటి తెలిపారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన కెజిబివి విద్యార్థినీలను అభినందించిన జిసిడిఓ



**వెల్దుర్తి, నవంబర్6, ప్రభాతవార్త :** జిల్లాకేంద్రంలో జరిగిన జాతీయబాలల సైన్స్ కాంగ్రెస్ పోటీల లో రాణించి జిల్లాలో మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయికి వెల్దుర్తికి చెందిన కెజిబివి విద్యార్థీనీలు ఎంపికైన విషయం తెలిసిందే. వెల్దుర్తి కెజిబివిని సోమవారం జిసిడిఓ(గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) సునీత ఆకస్మికతనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. స్టడీ అవర్‌ను తనిఖీ చేసి విద్యార్థినీలతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సం దర్భంగా జిల్లాలో మొదటిస్థానంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపికైన పదోతరగతి విద్యార్థినీ ఎలీనాప్రియదర్శి నితో పాటు 9వ తరగతి విద్యార్థినీ మానసలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో మౌలికవసతులు, విద్యార్థినీలు తమ ప్రతిభను కనపరచడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ షాకీరాబేగం, సైన్స్ ఉపాధ్యాయినీ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## దీబగుంట్ల ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థులకు వాయిస్ వారి సహాయం

**నంద్యాల హాస్పటల్, నవంబరు 6, ప్రభాతవార్త:** దీబగుంట్ల ప్రభుత్వ జూనియర్‌కళాశాల విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల ఫీజులకు వాయిస్ వారి సహాయం, వ్యక్తిత్వ వికాస సదస్సులో వాయిస్ అధ్యక్షులు మురళీకృష్ణ, టైం మేనేజ్‌మెంటుపై వాయిస్ మెంబరు ్ శ్రీనివాసులు, లక్ష్యము - సాధన శ్రీ కావాలి సుగున్, సెల్‌ఫోన్ అడిక్షన్ అంశాలపై ఉపన్యసించారు. ఇద్దరు కళాశాల టాపర్స్‌కు క్యాష్ అవార్డు, గిఫ్ట్, 9 మంది తల్లిదండ్రి లేని 9 మంది బీద విద్యార్థులకు బి శివప్రసాద్‌రావు ద్వారా రూ.7650లు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలచంద్రుడు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాసంకల్పయాత్రకు నేటితో 6 వసంతాలు



**నంద్యాల క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రజాసంకల్పయాత్రకు నేటికి 6 వసంతాలు పూర్తి అయ్యాయని వైనాట్ 175కు 175 సీట్లల సాధించి తీరుతామని ఎమ్మెల్సీ ఇసాకబాష, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, గంగిశెట్టి శ్రీదర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి అలాగే శ్రీనివాసనగర్, చామకాల్వ సెంటర్‌లోని వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనాడు ప్రజాసంకల్పయాత్రలో ప్రజల చెంతన ఉండి కష్టనష్టాలను, ఇబ్బందులు తెలుసుకొని వాటి పరిష్కారానికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని రాష్ట్రంలో నూటికి 99 శాతం హామీలు అమలుచేశారని తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిలనే కాకుండా అనేక హామిలు నేరవేర్చామని చెప్పడానికిగర్విస్తున్నామన్నారు. గత టిడిపిపాలనలో మ్యానిఫెస్టోలో విడుదల చేసిన హామిలు ఏఒక్కటి నేరవేర్చలేదని అరోపించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన విప్లవాత్మక విధానాలు అమలుచేస్తు దేశంలో ఏ రా ష్ట్రంలో చేపట్టని అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రానున ్న ఎన్నికల్లో నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిశోర్‌రెడ్డిని గెలిపించి ఆశీర్వదించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీయల్ డైరెక్టర్ కలాం, మాజీ మున్సిపల్ చైర్మన్ కైపరాముడు, జాకీర్‌వుశేన్, పున్నాశేషయ్య, జిల్లా లీగల్‌సేల్ అధ్యక్షులురామసుబ్బయ్య, వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు అడ్డగాళ్ళ మల్లికార్జున జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్‌నాయక్ వార్డు ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఆర్టీసి డ్రైవర్‌పై దాడిచేసిన గుండాలను కఠినంగా శిక్షించాలి



**కర్నూలు న్యూసిటి, నవంబరు, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసి బస్సు డ్రైవర్ బెంగుళూరు నుండి విజవాడకు ప్రయాణం చేస్తుండగా కారు అడ్డంగా ఉదని పక్కకు దారి ఇవ్వమని హారన్ కొట్టడాన్ని ఆగ్రహించిన కొంత మంది రౌడీ మూకలు అధికారపార్టీ ముసుగులో వున్న వారు ఆర్టీసి బస్సు డ్రైవర్‌ను గాయపరిచిన విషయం అందరికి విధితమే. డ్రైవర్‌పై దాడిచేసి గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడిన అధికార పార్టీముసుగులో వున్న గుండాలు కఠినంగా శిక్షించాలని టిఎన్‌టియుసి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికులపై ప్రభుత్వ ఉద్యోగులపై అధికారపార్టీ ముసుగులో వున్న నాయకులు రౌడీలు గుండాలు దాడిచేయడం అనేది పరిపటిగా మారింది. అధికార పార్టీవ్యక్తులపై ఉదాసీనంగా వ్యవహరించడం దాడి చేసి ఇన్నిరోజులైనా నేటకి ప్రధాననిందితుడు సుధీర్ అనే వైసీపీ నాయకుడిని అరెస్టుచేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. ఈవిషయంపై జిల్లామెజీస్ట్రేట్ స్పందించాలని, దోషులను శిక్షించాలని ఇటువంటి సంఘటనలు రాష్ట్రంల ఎక్కడా జరగకుండా చూడాలని కోరుతూ మీ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత ్వం అధికారంలోకి వచ్చిన తరువాత శాంతిభద్రతలు గాడితప్పాయని అధికారులు కూడ అధికారపార్టీకి వత్తాసు పలుకుతున్నారని ప్రభుత్వ యంత్రాంగం సక్రమ పద్దతిలో వ్యవహరించడం లేదని విమర్శించారు.

## పారామెడికల్ కోర్సులకై మిగిలిన ఖాళీలకు ధరఖాస్తులు

**కర్నూలు అర్బన్, నవంబరు 2, ప్రభాతవార్త:** 223-24 సంవత ్సరానికి డిప్లొమో ఇన్ పారామెడికల్ కోర్సులకు మిగిలిన ఖాళీలకు సెక్రెటరీ ఏపీస్టేట్ అలైడ్అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషల్ కౌన్సిల్ విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు ఇంటర్మీడియట్ అర్హత గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించాల్సిన తేది 10-11-203 వరకు పొడిగించారు. అభ్యర్థులు కర్నూలు వైద్యకళాశాల కర్నూలు నందు రూ.100లు రుసుం చెల్లించి వారి పేర్లు నమోదుచేసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ధరఖాస్తులు డబ్ల్యుడబ్ల్యు.ఏపీపీఎంబి.సిఓ.ఇన్/ఏపీఎస్ఏహెచ్‌పిసి.సిఓ.ఇన్ వెబ్‌సెట్‌నందు లభించును మిగిలియున్న ఖాళిల వివరాల కొరకు డబ్ల్యుడబ్ల్యు.కర్నూలుమెడికల్‌కళాశాల.ఏసి.ఇన్ వీక్షించగలరు.

## ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న వృద్ధుడికి పెన్షన్ అందజేసిన వాలంటరీ



**పగిడ్యాల, నవంబరు 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల గ్రామ సచివాలయం -1, పరిధిలో నివాసం వుంటున్న గుర్రం బలరాం అనారోగ్యానికి గురయ్యారు. దీంతోచికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలియడంతో వాలంటరీ రిజ్వాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్రం బలరాం వద్దకు వెళ్లి వృద్ధాప్యపెన్షన్ అందజేసినట్లు వాలంటరీ రిజ్వాన సోమవారం తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో పెన్షన్ అందజేసిన వాలంటీరీకు గుర్రం బలరాం కృతజ్ఞతలు తెలిపారు.

## భూరీసర్వేకు రైతులు సహకరించాలి



**హొలహర్వి, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూరీసర్వేకు గ్రామాల్లోని రైతులు సహకరించాలని మండల తహశీల్దార్ మల్లికార్జున అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో భూరీసర్వేపై సచివాలయ సర్వేయర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల వివరాలు, భూ సమస్యలు తలెత్తకుండ ఉండాలని ప్రభుత్వం భూ రీసర్వే నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో త్వరలో సమగ్ర భూసర్వే ప్రారంభవం అవుతుందన్నారు. కొత్త టెక్నాలజీతో డ్రోన్ కెమెరాల ద్వారా భూములు సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికి భూ సమస్యలు రాకుండ భూమి వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూరీసర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో విఆర్ఓలు లింగప్ప, తిప్పన్న, రాఘవేంద్రస్వామి, లోక్‌వీరా, ఆయా గ్రామాల సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## వలసలు నివారించాలి..!



**ఆదోని రూరల్, నవంబరు 6, ప్రభాతవార్త :** వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు, కూలీలు పొట్ట చేతపట్టుకుని జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని తక్షణమే వలసలు నివారించాలని అలాగే కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్నటువంటి రూరల్ మండలాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు సీజనల్ హాస్టల్స్ ఎక్కడ..? అని టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె కృష్ణమ్మ అన్నారు. సోమవారం తెదేపా ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు వలసలు వెళ్తుండడంతో వారితో పాటు పిల్లలు కూడా వలసలకు వెళ్తున్నారని ఎందుకంటే పిల్లల్ని ఒంటరిగా ఊళ్లలో వదిలి పెట్టకుండ తీసుకెళ్తున్నారన్నారు. ముఖ్యంగా 1-5వ తరగతి చదువుకునే పిల్లలు 60-70శాతం చిన్నతనం నుండి వలసల వలన చదువుకు దూరం అవుతున్నారన్నారు. అలాగే 6-10వ తరగతి చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తే బాగుంటుందన్నారు. ఇలా విద్యార్థులు సీజన్‌లో వలసలు వెళ్లిపోయి డ్రాప్‌ఔట్ అవ్వడం వల్ల చదువులకు వెనుకబడిపోవడంతో వాళ్లకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఏరియాలలో వలసలు ఎక్కువగా వెళ్తున్నారని అక్కడ మండల రిసోర్స్ పర్సన్, విద్యావాలంటీర్, సచివాలయాలకు సంబంధించిన విద్య అసిస్టెంట్, మండల విద్యాధికారి(ఎంఈఓ), సర్వశిక్ష అభియాన్ వారందరు కూడా గ్రామాల్లో పర్యటించి ఎవరు వలసలు వెళ్తున్నారో వారి పిల్లల్ని పిల్చుకెళ్తున్నారా..లేదా..విచారించి తమతో పాటు తీసుకెళ్లిపోతున్న తల్లిదండ్రులను ఒప్పించి వాళ్లను సీజనల్ హాస్టల్స్‌లో చేర్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, గోపాల్, మాజీ ఎంపిటిసి రాజేశ్వరి, తెలుగు యువత ఉపాధ్యక్షులు జి రామకృష్ణ, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు సాదిక్, సయ్యద్, వాసీం ఖాద్రి, వలి, రాఘవేంద్రరెడ్డి, ఈరన్న, వీరేష్, నాయకులు పాల్గొన్నారు.

## మోత్కూరులో ఆధార్ కేంద్రం ప్రారంభం



**వెలుగోడు, నవంబర్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మాధవరం సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా యం.పి.డి.ఓ. అమానుల్లా మాట్లాడుతు ఈ ఆధార్ నమోదు కేంద్రానన్ని మండల పరిధిలోని మోత్కూరు, బోయరేవుల, మాధవరం, తిమ్మనపల్లి మరియు చుట్టు ప్రక్కల గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు యువనాయకులు ఎం.సుధాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కర్నూలు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



**కర్నూలు రూరల్, నవంబరు 6, ప్రభాతవార్త :** కర్నూలు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి నారాయణ, మండల కార్యదర్శి పిబి ఉసేనయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో మండల నాయకులు రాఘవేంద్ర, ఆంజనేయులు, బిసన్నలతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో అతిపెద్ద మండలాలుగా ఉన్న మండలాలలో కర్నూలు మండలం ఒకటన్నారు. 10వేల జనాభా కలిగిన ఐదు గ్రామాలు మండలంలో ఉన్నాయని 30గ్రామాలతో కూడిన అతిపెద్ద మండలమన్నారు. మండలంలో 27వేల ఎకరాల్లో రైతులు సాగు చేసుకున్నారన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు వస్తాయని, కొన్ని గ్రామాలకు కెసి కెనాల్, తుంగభద్ర నది ద్వారా సాగునీళ్లు వస్తాయని రైతులు పంటలు బాగా వేసుకున్నారని కానీ వర్షాలు కురవక సాగునీరు రాక పంటలు వేసి నష్టపోయారన్నారు. రెవెన్యూ అధికారులు మరోసారి పరిశీలించి అవసరమైతే కరువుపై సర్వే చేసి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. ఇప్పటికే లక్షలు ఖర్చు చేసి అప్పలపాలైన రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అగ్రికల్చర్ జెడిని పిలిచి మండలంలో పంటనష్ట పరిహారాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలనా ్నరు. వచ్చిన నివేదిక ఆధారంగా కరువు మండలంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. జెసిని కలిసిన వారిలో మండల నాయకులు రాఘవేంద్ర, ఆంజనేయులు, బీసన్నలు వున్నారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకై విద్యాసంస్థలు బంద్



**హొళగుంద, నవంబరు 6, ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకై కడప లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికై ఈ నెల 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు తెలిపారు. సోమవారం హొళగుందలోని తనూజ డిగ్రీ కళాశాలలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకై 32మంది ప్రాణత్యాగాలతో ఏర్పడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దారుణమనా ్నరు. బిజెపి అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారుగా లక్ష మందికిపైగా ఉపాధి లభిస్తుందని వారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కాపాడుకుంటూ కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని జరుగుతున్న ఈ బంద్‌ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మంజు, రవి, దివాకర్, మల్లి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేయాలి



**దేవనకొండ, నవంబరు 6, ప్రభాతవార్త :** హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగునీరు ఇవ్వాలని అలాగే మండలంలోని చెరువులన్నింటికి హంద్రీనీవా ద్వారా నీరు మళ్లించాలని కోరుతూ మండల కేంద్రంలో నవంబరు 8,9వ తేదీల్లో 30గంటల నిరవధిక దీక్షను చేపడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్‌లు తెలిపారు. సోమవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం కరువుతో అల్లాడుతున్న దేవనకొండ మండలంను కరువు నుండి శాశ్వత విముక్తి చేసే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో ఇప్పటికే హంద్రీనీవా ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు రైతులకు అందుతుందన్నారు. మండలంలోని పైతట్టు గ్రామాలైన గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బంటుపల్లి, బేతపల్లి, చెల్లెలచెలిమిల, బండపల్లి తదితర గ్రామాలకు సాగునీటి కోసం గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేస్తే గ్రావిటీ కింద 20వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉందన్నారు. మండలంలో ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8,9తేదీల్లో జరిగే నిరవధిక దీక్షను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల ఉపాధ్యక్షులు యూసుఫ్‌భాషా, ఈరప్ప, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ఆదుకున్న సిఎం రిలీఫ్‌ఫండ్



**తుగ్గలి, నవంబరు 6, ప్రభాతవార్త :** నిరుపేదలు ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతుండగా వారికి ఊరట లభించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో గొప్ప పథకమని పత్తికండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కొనియాడారు. సోమవారం తుగ్గలికి చెందిన పందికోన నాగమణి భర్త పదికోన రాజు గత కొద్దిరోజుల క్రితం ఎర్రగుడి గ్రామానికి సమీపాన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. అయితే పత్తికొండ ఎమ్మెల్యే తుగ్గలిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు మృతుడి భార్య నాగమణి తన భర్త రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడని తనకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారని దీంతో తన కుటుంబాన్ని ఆదుకోవాలని విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2లక్షల చెక్కును ఆర్థిక సహాయంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ వైద్యపరంగా విలువైన ప్రాణాలను దక్కించుకునేందుకు అత్యవసర పరిస్థితుల్లో పేదప్రజలు ఆర్థికంగా ఖర్చు చేసి ఆ తర్వాత ఇబ్బందులు పాలుకాకుండ ఉండాలని సిఎం జగన్ సిఎం రిలీఫ్ ఫండ్‌ను ప్రత్యేకంగా తీసుకొచ్చారని దీని ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక అండ లభిస్తుందని అన్నారు. వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మండల విస్తరణాధికారి హఠన్మారణం



**చాగల మర్రి, నవంబ ర్6, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలం ప్రజా పరిష త్ కార్యాలయంలో మండల విస్తర ణాధికారిగా మేజర్ గ్రామ పంచా యతీ ఇన్‌చార్జ ఈవోగా పనిచేస్తున్న సంగటి శ్యాముల్ సుందరసుదర్శన్‌రావు(56) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి కొద్దిగా ఛాతిలో నొప్పిగా ఉందని తెలపడంతో హుటాహుటిన నంద్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించామన్నారు. అక్కడ చికిత్స చేస్తుండగా తీవ్రమైన ఛాతి నొప్పి వచ్చి ఆయన సతీమణి లలితమ్మ, కుమారుడు ప్రశాంత్‌లు తెలిపారు. సుదర్శన్‌రావు భౌతికకాయాన్ని కడప జిల్లా కాశిరెడ్డినాయన మండలం నర్సాపురానికి తరలించారు. విషయం తెలుసుకున్న వైసీపీ నంద్యాల జిల్లా జేసీఎస్ షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, ఎంపిడివో మహబూబ్ దౌలా, మండల సీనియర్ సహాయకులు నరసింహబాబు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది నర్సాపురం గ్రామానికి చేరుకుని మృతదేహం పై పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వ తక్షణ సహాయాన్ని ఎంపిడివో మహబూబ్ దౌలా మృతుడి కుమారుడికి అందజేశారు. అలాగే ఆయన అక్కడి నుండి చరవాణిలో మాట్లాడుతూ సుదర్శన్‌రావు పంచాయతీ ఈవోగా విధులు నిర్వహిస్తూ ఇటీవలనే ఈవోఆర్డీగా పదోన్నతి పొందారన్నారు. విధి నిర్వహణలో ఎంతో నిక్కచ్చిగా, నీతినిజాయితీగా, నిబద్దతతో విధులు నిర్వహించారన్నారు. చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి, మండల అభివృద్ధికి ఆయన కృషి చేశారని అలాంటి వ్యక్తి మనమధ్య లేరని తెలియడంతో నాకు చాలా బాధగా ఉందన్నారు. దేవుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుకున్నమన్నారు.

## ప్రతిపక్ష నేతగా జగన్ చేపట్టిన పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తి....



**గడివేముల, నవంబర్06, ప్రభాతవార్త;** ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేప్టిన పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా నంద్యాల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శిరుప శ్రీనివాసరెడ్డి ఆనాటి పాదయాత్రలో నిత్యం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట పాల్గొన్నానని తెలిపారు. సోమవారంనాడు ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ప్రజా సంకల్ప యాత్ర పేరుతో చేసిన పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తి అయ్యిందని, 341 రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలగుండా 3,648 కి.మీ. నడిచారన్నారు. పాదయాత్రలో ప్రజల సమసయలు తెలుసుకొని, వాటిని మేనిఫెస్టోలో పెట్టి, అందులో 98 శాతం పనులు పూర్తి చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. అణగారిన వర్గాలకు భరోసా ఇచ్చిన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. ప్రజల కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఆనాడు చేసిన పాదయాత్ర నేడు రాష్ట్రంలో సంక్షేమ రాజ్యానికి నాంది పలికిందని, భావితరాలకు బంగారుబాట వేయడానికి అవకాశం కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన నేత జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆరేళ్ల క్రితం ఒక గొప్ప యజ్ఞం ప్రారంభమైతే దాని ఫలాలు నేడు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ పార్టీ ఎమ్మెల్యేలు విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడడం ఖాయమన్నారు.

## అత్త, మామల జ్ఞాపకార్థంగా ఉచిత వైద్యశిబిరం



**ఆదోనిలీగల్, నవంబర్06, ప్రభాతవార్త ;** మానవ ఆరోగ్యం సంరక్షణ కోసం ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ యు.సోమశేఖర్ అన్నారు. సోమవారం తన అత్త, మామల జ్ఞాపకార్థం పట్టణంలోని బీఎన్ టాకీస్ ప్రాంతంలో క్లీనిక్ మందులు ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రోగాలు రావడం ప్రతి మనిషికి సర్వసాధారణమన్నారు. తగిన సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లీనిక్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ; యువనేత జయమనోజ్‌రెడ్డి



**ఆదోనిటౌన్, నవంబర్06, ప్రభాతవార్త;** ఎన్నో యేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేదిశగా ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, వైఎస్సార్సీపీ యువనేత జయమనోజ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆదోని పట్టణంలోని 28వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు కదిలారు. దాదాపు 350 గడపలను సందర్శిం చారు. ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఎవరై అధధైర్యపడవద్దని, ఏదేని సమస్య ఉన్నా ప్రభుత్వం కచ్చితంగా పరిష్కారం చేస్తుందని తెలిపారు. స్థానిక సమస్యలు ఏవేని ఉన్నా తమదృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేకు వివరించి వాటిని పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, కౌన్సిలర్లు రహమాన్, లక్ష్మన్న, గోవిందు, నాయకులు, కార్యకర్తలు వీరప్ప, రామకృష్ణ, మహ్మద్, ఇషాక్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**- ఘనంగా ప్రజా సంకల్పయాత్ర వేడుకలు**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు నేఇతో ఆరేళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా 28వ వార్డు మట్కారీగేరిలో చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేకును జయమనోజ్‌రెడ్డి చేతులమీదుగా కట్ చేసి పార్టీ శ్రేణులు, ప్రజలకు పంచి పెట్టారు. ప్రజా సంకల్పయాత్ర నేటితో ఆరేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## 'చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి-బీసీ



**నాగిశెట్టిపల్లె(కొలిమిగుండ్ల), నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ సిఎం అయితేనే ఎపి అభి వృద్ధి చెందుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పెర్కొ న్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని నాగిశెట్టిపల్లె గ్రా మంలో బాబు ష్యూరిటీ భవిష్య త్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల రామేశ్వరరెడ్డితో కలిసి బీసీ ఇందిరమ్మ గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను, వైసీపీ మోసాలను ప్రజలను వివరించారు. అదే సందర్భంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరించా రు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాల ని, ఎమ్మెల్యేగా బీసీ జనార్ధనరెడ్డికి మద్దతు పలకాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, సురేష్‌నాయుడు, రంగమనాయుడు, నరేంద్ర, పుల్లయ్య, సూరి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.


**వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, కర్నూలు**

ఆర్.సి.నెం. 112/2022 — బహిరంగ వేలము ప్రకటన — తేదీ : 06.11.2023

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కర్నూల్ మార్కెట్ యార్డు వెలుపల ఖాళీగా ఉన్న వాణిజ్య దుకాణములకు తేదీ: 10.10.2023న నిర్వహించవలసిన బహిరంగ వేలము కొన్ని అనివార్య కారణాలతో వాయిదా వేయడం జరిగినది. వాయిదా వేయబడిన బహిరంగ వేలము తేదీ : 14.11.2023న మధ్యాహ్నము 3.00 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కర్నూలు నందు నిర్వహించబడును. కావున ఇంకనూ ఎవరైనా ఆసక్తి కలిగిన వారు అన్ని పని దినములలో కార్యాలయము నందు దరఖాస్తు చేసుకొనవచ్చును అని తెలియజేయడమైనది.

సం/- కె.గోవిందు, ఎంపిక శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, కర్నూలు

